## ఆటో కార్మికుల సమస్యలపై చలో కలెక్టరేట్




అగ్నిధార న్యూస్,( రామగుండం) :

ఆటో కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర ఆటో యూనియన్ జేఏసీ ఆధ్వర్యంలో శుక్రవారం చలో కలెక్టరేట్ నిర్వహించారు. జేఏసీ పెద్దపల్లి జిల్లా గౌరవ అధ్యక్షుడు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు వ్యాల్ల హరీష్‌రెడ్డి నేతృత్వంలో గోదావరిఖని చౌరస్తా నుంచి ఆటో ర్యాలీ నిర్వహించారు. అనంతరం కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా హరీష్‌రెడ్డి మాట్లాడుతూ 2023 ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఆటో డ్రైవర్లకు ఇచ్చిన సంక్షేమ బోర్డు, నెలకు రూ.12 వేల జీవనభృతి, ఆటోనగర్ల ఏర్పాటు వంటి హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. మహాలక్ష్మి పథకం ఉచిత బస్సు ప్రయాణంతో ఆటోలకు గిరాకీ తగ్గి కార్మికులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఆటో కార్మికుల సమస్యలను పరిష్కరించకుంటే ఈ నెల 24 నుంచి రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక బంద్ చేపడతామని హెచ్చరించారు. రూ.1,000 కోట్లతో ప్రత్యేక ఆటో కార్పొరేషన్ ఏర్పాటు, 50 ఏళ్లు పైబడిన డ్రైవర్లకు రూ.10 వేల గౌరవ పెన్షన్, ప్రత్యేక బీమా, అధికారిక ఆటో పార్కింగ్ స్థలాలు, అక్రమ టూ వీలర్ ట్యాక్సీలపై నిషేధం, ప్రైవేట్ ఫైనాన్స్ సంస్థల వేధింపుల నియంత్రణ, ఇళ్లు లేని ఆటో డ్రైవర్లకు ఇళ్లు, ఆటో రంగానికి ప్రత్యేక పరిశ్రమ హోదా తదితర డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో ఆటో జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు మంద రవికుమార్, బీఆర్ఎస్ నాయకులు జాహిద్ పాషా, పోలాడి శ్రీనివాసరావు, బూరుగు వంశీకృష్ణ, ఆటో జేఏసీ నాయకులు బురహాన్, జబ్బార్, కదార్ల శ్రీధర్, అన్నుబాయ్, చొప్పరి శ్రీనివాస్, రంగు దుర్గాప్రసాద్, కే.వి.చందు, అనిల్‌రావు, సార్ల ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్య హక్కుల కోసం ఉద్యమించాలి



అగ్నిధార న్యూస్,( రామగుండం) :

దేశంలో దోపిడీ వ్యవస్థకు వ్యతిరేకంగా ప్రజాస్వామ్య హక్కులు, ప్రజల అధికార సాధన కోసం ఉద్యమాలు కొనసాగుతున్నాయని జీ.ఎన్.రావు పేర్కొన్నారు. ఒక వీరుడు మరణిస్తే వేలాది మంది ఉద్యమకారులు పుట్టుకొస్తారనే చారిత్రక సత్యాన్ని ప్రస్తుత పరిణామాలు చాటుతున్నాయని అన్నారు. అల్లూరి సీతారామరాజు, భగత్‌సింగ్ వంటి పోరాట యోధుల స్ఫూర్తితో దేశవ్యాప్తంగా పలువురు ప్రజా సమస్యలపై ఉద్యమిస్తున్నారని తెలిపారు. పాలకులు ప్రకటించిన లక్ష్యాలు, దేశంలో నెలకొన్న వాస్తవ పరిస్థితుల మధ్య వ్యత్యాసాన్ని ప్రజలు ప్రశ్నిస్తున్నారని పేర్కొన్నారు. ప్రజల రాజ్యాంగ హక్కులు, నిజమైన ప్రజాస్వామ్య వ్యవస్థ కోసం పోరాడుతున్న వారిపై ప్రభుత్వం ప్రజాస్వామ్య పద్ధతిలో స్పందించాలని ఆయన కోరారు. ప్రజా సమస్యల పరిష్కారం, సమానత్వం, సామాజిక న్యాయం కోసం ప్రజలు సంఘటితంగా ముందుకు సాగాలని జీ.ఎన్.రావు పిలుపునిచ్చారు.

## తహాశీల్దార్ నీ సన్మానించిన ఆర్య వైశ్య సంఘం రాష్ట్ర నాయకులు

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఉత్తమ సేవలకు గాను అవార్డు అందుకున్న వెల్దండ మండల తహసీల్దార్ కార్తీక్ కుమార్ ప్రముఖ సంఘ సేవకులు ఆర్యవైశ్య రాష్ట్ర నాయకులు కౌన్సిలర్ పాపిశెట్టి రాము మిత్ర మండలి సభ్యులు శ్రీను నాయక్ ప్రజాప్రతినిధులు మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా శాలువాతో సన్మానించారు. తహసీల్దార్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయనకు శాలువా కప్పి, పూలమాల వేసి అభినందనలు తెలిపారు. ప్రభుత్వ సేవలను ప్రజలకు సమర్థవంతంగా అందించడంలో, మండల అభివృద్ధిలో ఆయన చేస్తున్న కృషిని ప్రశంసించారు ఈ సందర్భంగా తహసీల్దార్ కార్తీక్ కుమార్ మాట్లాడుతూ తనకు వచ్చిన అవార్డు తన ఒక్కడిది కాదని, సిబ్బంది అందరి సహకారంతోనే సాధ్యమైందని తెలిపారు. భవిష్యత్తులో కూడా ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు, అధికారులు పాల్గొన్నారు.




## ఉప్పల ట్రస్ట్ ఆధ్వర్యంలో మృతురాలు కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

కల్వకుర్తి మున్సిపాలిటీ , హనుమాన్ నగర్ కాలానికి చెందిన కారగండ్ల సుమతమ్మ అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఈవిషయాన్ని బిఆర్ఎస్ పార్టీ నాయకులు ద్వారా తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉ మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ మృతురాలు కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ మున్సిపల్ చైర్మన్ రాచోటి శ్రీశైలం, ఆర్య వైశ్య సంఘం జిల్లా నాయకులు దాచేపల్లి శ్రీనివాసులు, ఉప్పల వెంకటేష్ అన్న సైన్యం దారమోని గణేష్, ఐలా శేఖర్ గౌడ్, రాజు,యాకుబ్, మురళి తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్‌పై దుష్ప్రచారాన్ని సహించం



డా, మార్షల్ దుర్గం నగేష్

అగ్ని ధార న్యూస్ (హైదరాబాద్) :

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌పై తప్పుడు ప్రచారం చేస్తూ 'కల్పిత నాయకుడు' పేరుతో పుస్తకం ప్రచురించేందుకు ప్రయత్నిస్తున్న హమారా ప్రసాద్ చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని సమతా సైనిక్ దళ్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ మార్షల్ దుర్గం నగేష్ అన్నారు. అంబేద్కర్ ఆశయాలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న వారిని అడ్డుకోవాల్సిన బాధ్యత ప్రతి అంబేద్కర్ వాదిపై ఉందన్నారు. అంబేద్కర్ ఫొటోలు, జై భీమ్ నినాదాలు ఉపయోగించుకునే నాయకులు, మేధావులు ఈ వ్యవహారంపై ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. స్వార్థ ప్రయోజనాల కోసం అంబేద్కర్ పేరును ఉపయోగించుకోవడం మానుకోవాలని హితవు పలికారు. తప్పుడు ప్రచారాన్ని అడ్డుకునేందుకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో నిరసన కార్యక్రమాలు చేపడతామని, అవసరమైతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అంబేద్కర్ ఆశయాల పరిరక్షణ కోసం ఎంతటి పోరాటానికైనా సిద్ధంగా ఉన్నామని నగేష్ స్పష్టం చేశారు.

## వృద్ధులను జాతీయ సంపదగా గుర్తించాలి



అగ్నిధార న్యూస్,(రామగుండం):

వృద్ధులను దేశానికి భారంగా కాకుండా జాతీయ సంపదగా గుర్తించి, వారి హక్కులు, ఆరోగ్యం, ఆర్థిక భద్రతకు ప్రభుత్వాలు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని డెమొక్రటిక్ సీనియర్ సిటీజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణుమాధవ్ డిమాండ్ చేశారు. వరల్డ్ సీనియర్ సిటిజన్స్ డే సందర్భంగా కొత్రెముల సుప్రభాత్ టౌన్‌షిప్‌లో అసోసియేషన్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణలో సుమారు 48 లక్షలు, దేశవ్యాప్తంగా 16 కోట్ల మంది వృద్ధులు ఉన్నారని తెలిపారు. వృద్ధుల పోషణ, సంక్షేమ చట్టం-2007ను పకడ్బందీగా అమలు చేయాలని కోరారు. పేద వృద్ధులకు ఉచిత మధ్యాహ్న భోజనం, ఆర్టీసీ బస్సుల్లో 50 శాతం రాయితీ, రైల్వే రాయితీల పునరుద్ధరణ, ఆసుపత్రుల్లో ప్రత్యేక వార్డులు, ప్రభుత్వ కార్యాలయాలు, బ్యాంకులు, పోస్టాఫీసుల్లో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సింగరేణి రిటైర్డ్ ఉద్యోగులు, ఈపీఎఫ్ పెన్షన్‌దారులకు కనీస పెన్షన్ రూ.10 వేలు చెల్లించాలని కోరారు. కార్యక్రమంలో టి. ప్రభాకర్‌గౌడ్, బంగారి రాజయ్య, గుత్తా రవీందర్‌రెడ్డి, పెట్టపత్రి మాధవరెడ్డి, సత్యనారాయణ, రాజా నర్సు, లక్ష్మీనారాయణ, ప్రభాకర్, మునిందర్‌రెడ్డి, శ్రీనివాస్, కొట్టే మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## నిమ్మకాయల పోచమ్మ మృతదేహానికి నీలం మధు నివాళులు

అగ్నిధార న్యూస్ సిద్దిపేట జిల్లా

ములుగు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, వంటిమామిడి మార్కెట్ మాజీ డైరెక్టర్ నిమ్మకాయల గణేష్ ముదిరాజ్ తల్లి నిమ్మకాయల పోచమ్మ మృతి చెందిన విషయం తెలుసుకున్న మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నీలం మధు ముదిరాజ్ వారి స్వగృహానికి వెళ్లారు. ఈ సందర్భంగా పోచమ్మ పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి మనోధైర్యం కల్పించారు. కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎంపీస్ రాష్ట్ర అధ్యక్షులు సుంకరబోయిన మహేష్ ముదిరాజ్, ప్రవీణ్ ముదిరాజ్, అశోక్ ముదిరాజ్, ములుగు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు యాదగిరి యాదవ్, డాకూరి అర్జున్, కాశబోయిన శేఖర్ ముదిరాజ్, జోగని రవి, దేవరాజ్ ముదిరాజ్, భగవాన్ తదితరులు పాల్గొన్నారు.

## జనగామ ప్రధాన రోడ్డుకు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలి



అగ్ని ధార న్యూస్,(రామగుండం) :

రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 6వ డివిజన్ జనగామ ప్రధాన రోడ్డుకు సెంట్రల్ లైటింగ్ సౌకర్యం ఏర్పాటు చేయాలని సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యుడు తొడుపునూరి రమేశ్‌కుమార్ కోరారు. ఈ మేరకు శుక్రవారం మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. జనగామలో ఎనిమిది నెలల క్రితం ప్రధాన రహదారి నిర్మాణం పూర్తయినా లైటింగ్ సౌకర్యం లేక రాత్రివేళల్లో చీకటిగా ఉంటోందన్నారు. దీంతో ప్రజలు, వాహనదారులు ఇబ్బందులు పడటంతో పాటు ప్రమాదాలకు అవకాశం ఉందని పేర్కొన్నారు. జనగామలోని త్రిలింగ రాజరాజేశ్వరస్వామి ఆలయానికి వివిధ ప్రాంతాల నుంచి భక్తులు నిత్యం వస్తుంటారని తెలిపారు. ఆలయ ప్రాముఖ్యత దృష్ట్యా భవిష్యత్తులో మరింత మంది భక్తులు, పర్యాటకులు వచ్చే అవకాశం ఉన్నందున సాధారణ వీధి దీపాలకు బదులుగా ప్రధాన రోడ్డుకు ఇరువైపులా ఆకర్షణీయమైన సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలని రమేశ్‌కుమార్ కోరారు.

## జనసేన తెలంగాణ అధికార ప్రతినిధిగా మూల హరీష్‌గౌడ్

అగ్ని ధార న్యూస్ ,(పెద్దపల్లి) :



జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధిగా మూల హరీష్‌గౌడ్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా పార్టీ అధిష్ఠానానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకంతో కీలక బాధ్యతలు అప్పగించినందుకు జనసేన పార్టీ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, పార్టీ ప్రధాన కార్యదర్శి రామ్ తాళ్లూరి, ఉపాధ్యక్షుడు బొంగునూరి మహేందర్‌రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ఇన్‌చార్జి నేమూరి శంకర్‌గౌడ్, రాష్ట్ర ప్రచార కార్యదర్శి ఆర్.కె. సాగర్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు రాధారం రాజలింగంకు హరీష్‌గౌడ్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ తనపై ఉంచిన విశ్వాసంతో బాధ్యత మరింత పెరిగిందని పేర్కొన్నారు. అధికార ప్రతినిధిగా పార్టీ విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతోపాటు తెలంగాణలో జనసేన పార్టీ బలోపేతానికి తనవంతు కృషి చేస్తానని మూల హరీష్‌గౌడ్ తెలిపారు.

## ఎక్సైజ్ ఉద్యోగుల సంఘానికి నూతన కార్యవర్గం



అగ్నిధార న్యూస్,(పెద్దపల్లి) :

జిల్లా నిషేధ, ఆబ్కారీ శాఖలో కానిస్టేబుల్, హెడ్ కానిస్టేబుల్ అసోసియేషన్ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. జిల్లాలోని సిబ్బంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. జిల్లా ఎన్నికల అధికారి, డీటీఎఫ్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ శిరీష నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. అధ్యక్షుడిగా హెడ్ కానిస్టేబుల్ శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శిగా సౌకత్ అలీ, కోశాధికారిగా విష్ణువర్ధన్, అసోసియేషన్ అధ్యక్షుడిగా నాగరాజు, ఉపాధ్యక్షుడిగా ప్రశాంత్, మహిళా సమైక్య కార్యదర్శిగా తిరుమల, ప్రచార కార్యదర్శిగా సురేశ్ ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా శిరీష, సంతోష్ ఎన్నికైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ శ్రీనివాస్, ప్రవంతితోపాటు శాఖ సిబ్బంది పాల్గొన్నారు. నూతన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ.. ఎక్సైజ్ శాఖలోని కానిస్టేబుళు , హెడ్ కానిస్టేబుళ్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.

## వయ్యారి భామ కాంగ్రెస్ గడ్డి నిర్మూలనపై అవగాహన సదస్సు

అగ్నిధార సిద్దిపేట జిల్లా



వర్గల్ మండలం, షేరిపల్లి గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయ విద్యార్థులు పార్థీనియం వయ్యారి భామ కాంగ్రెస్ గడ్డి నిర్మూలనపై అవగాహన సదస్సు సర్పంచ్ పావని మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామీణ వ్యవసాయ అనుభవ కార్యక్రమం రావెప్ లో భాగంగా ఈ సదస్సు జరిగింది. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఆరోగ్య వ్యవసాయ నష్టాలు పార్థీనియం వల్ల మనుషులకు అలర్జీలు, ఆస్తమా, చర్మవ్యాధులు వస్తాయని; పంటల దిగుబడి తగ్గడంతో పాటు పశువుల ఆరోగ్యానికి కూడా ఇది హానికరమని విద్యార్థులు తెలపగా. మొక్కలు పూత దశకు రాకముందే పీకి వేయడం.?పీకిన మొక్కలతో కంపోస్ట్ ఎరువు తయారు చేయడం. జీవ రసాయన పద్ధతుల ద్వారా మొక్కలను పూర్తిగా నివారించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జి. బీరయ్య గ్రామీణ రైతులు, గ్రామస్థులు పాఠశాల విద్యార్థులు. వ్యవసాయ కళాశాల విద్యార్థులు: కె. హరిణి, వై. మానస రెడ్డి, కె. రాహిణి, జె. ధరణి కె. సిరి రెడ్డి. గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

